

వార్షికోత్సవాలకు ముస్తాబైన ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం

నేటి నుంచి ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ 3వ వార్షికోత్సవాలు ఈ నెల 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు విజయ్‌కుమార్ చౌదరి తెలిపారు. ఆలయ నిర్మాణ దాత, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఉదయం 6.30 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు స్వామి వార్ల శాంతి కల్యాణం, 9న మధ్యాహ్నం అన్న సమారాధన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నేడు వాసవీకన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు



వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు పంచామృత అభిషేకం, 10 గంటలకు సామూహిక కుంకుమార్చన, 11 గంటలకు గణపతి హోమం, మధ్యాహ్నం 12.30 గంటలకు అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయాలని కోరారు.



అకిరీనందన్‌ను అభినందిస్తున్న డిపో డీఎం హరి, ఏఎస్ఎం శ్రీలత

క్రీడాకారుడికి అభినందన

ఫతేనగర్, మే 6(ఆంధ్రజ్యోతి): అవకాశం కల్పిస్తే యువత అద్భుతాలు సృష్టిస్తారని కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో డీఎం శ్రీహరి అన్నారు. కూకట్‌పల్లి ఆర్టీసీకి డిపోకు చెందిన కండక్టర్ బి.మోహన్ కుమారుడు బానోతు అకిరీనందన్ ఇటీవల మొరాకో దేశంలో జరిగిన అంతర్జాతీయ పారా అథ్లెటిక్ 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించాడు. పథకం సాధించిన సందర్భంగా మోహన్ తన కుమారుడిని డిపో డీఎంకు పరిచయం చేయగా డీఎం నందన్‌ను ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం అధికారులు

బొటానికల్ గార్డెన్‌లో దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

గచ్చిబౌలి, మే 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ) దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో సంస్థ వైస్ చైర్మన్ జి.చంద్రశేఖర్‌రెడ్డి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవుల అభివృద్ధి, ఎకో టూరిజం, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, సీఎస్ఆర్ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అనరంతరం దశాబ్ది ఉత్సావాలకు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. పది రోజుల పాటు ఉత్సావాలు కొనసాగుతాయని, ఇందులో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించన్నుట్లు వివరించారు. 10కె వాక్, వెదురు ఉత్పత్తుల ప్రదర్శన, యూకలిప్టస్ మేళా, ఎకో టూరిజం డే, చందన సదస్సులు వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి 108 లీటర్లతో క్షీరాభిషేకం



స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

ఖైల్‌కాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రధాన ఘట్టాన్ని నిర్వహించారు. స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నేటికి 57 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా మంగళవారం విశేషపూజలు జరిగాయి. నిత్య హోమం, లక్ష్మీశ్రీవెంకటేశ్వర ప్రత్యేక మూలమంత్రహోమం, వేంకటేశ్వర స్వామి మూల విగ్రహానికి 108 లీటర్లతో క్షీరాభిషేకం, పంచాంమృతాభిషేకం, గంధాభిషేకం తదితర అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి దివ్య మూర్తులకు బంగారు తిరునామం, బంగారు హస్త అలంకరణలు శాస్త్రోత్తంగా జరిగాయి. యాగశాలలో మహాసుదర్శన హోమం, సుందరకాండ హోమం చేశారు. సుగంధ పుష్పాలతో అలంకరించిన వాహనంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి ఊరేగించారు శ్రీనివాసుని కల్యాణం కన్నుల పండువగా జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చందానగర్, మే 6(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియన వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. అలీండ్ కంపెనీ కార్యాలయం ఎదురుగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు సుమారు 65 సంవత్సరాల వయసున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమస్యలు పట్టని పాలకులు.. పరిష్కరించుకున్న ప్రజలు

- తీవ్రమైన మురుగు సమస్యతో సతమతమైన పీజేఆర్‌నగర్ కాలనీ వాసులు
- ఏళ్ల తరబడి ఎదురుచూసినా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతిధులు
- చివరకు చందాలు వేసుకుని సమస్యను పరిష్కరించుకున్న స్థానికులు



మోటార్‌లతో మురుగును తొలగిస్తున్న సిబ్బంది

హైదర్‌నగర్, మే 6(ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ కాలనీలో చాలాకాలంగా వేధిస్తున్న మురుగు సమస్యను పరిష్కరించుకునే దిశగా స్థానికులే ముందుకు కదిలారు. ప్రభుత్వం నుంచి పరిష్కారం కోసం చూడకుండా ప్రతి ఇంటి నుంచి కొంత మొత్తం వసూలు చేయడంతో పాటు దాతల సహాయంతో పనులను పూర్తిచేసుకున్నారు. కాలనీలోని జేఎన్ఎన్ యూఆర్ఎం గృహాలలో రెండు వరుసల్లో 500 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ నివాసాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో ఉన్న కొంత భాగం సరిగా లేకపోవడంతో ఇళ్ల మధ్య మురుగు నిండిపోయింది. దీనికి తోడు స్థానికంగా కొంతమంది వేసిన చెత్త, వ్యర్థాలు వేయడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

నాలుగేళ్లుగా ఇక్కడ పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు అధికారులు ముందుకు రాలేదు. దీంతో 500 కుటుంబాల వారు ఆ మురుగు మధ్యే బతుకుతున్నారు. వేరే చోటుకు వెళ్లి అద్దెలు చెల్లించి ఉండలేని పరిస్థితుల్లో అక్కడే కాలం వెళ్లదీస్తున్నారు. పలువురు నాయకులు సైతం ఇక్కడ పర్యటించిన సమయంలో ఇచ్చిన హామీలు పరిష్కారం చూపలేకపోయాయి. విసుగెత్తిన ప్రజలు సొంతంగా నిధులు సమకూర్చుకుని పది రోజులు శ్రమించి వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసుకున్నారు. వీరికి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మారేళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రాజానాయుడు, శ్రీనివాస్, శైలేష్, సావిత్రి, మున్నాభాయ్, శివ తదితరులు సాయం చేశారు.



జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయంలో వ్యర్థాలు



శుభ్రం చేసిన తర్వాత

కాలనీవాసులను అభినందించాలి



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాలనీ మొత్తం మురుగు, చెత్తాచెదారంతో నిండిపోయింది. ఇక్కడ నివసిస్తున్నవారు తరుచూ వ్యాధులు బారిన పడుతున్నారు. దీన్ని నివారించేందుకు రూ.50వేలు ఇచ్చి పనులు ప్రారంభించాం. అనంతరం కాలనీ వాసులే చందాలు వేసుకుని సమస్యను పరిష్కరించుకున్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కాలనీవాసులు ముందుకురావడం అభినందనీయం.

- మారెళ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు

అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోండి

- తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నేత మాధవరం కాంతారావు



తహసీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేస్తున్న మాధవరం కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): అక్రమంగా దేశంలో ఉంటున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాలపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్‌తో కలిసి మంగళవారం కూకట్‌పల్లి మండల తహసీల్దార్ స్వామి నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భద్రత విషయంలో ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. మండలం పరిధిలోని రెవెన్యూ గ్రామాల వారీగా జల్లెడ పట్టి అక్రమ వలసదారులు తక్షణమే దేశం విడిచివెళ్లేలా కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్వ పవన్‌కుమార్, గోపీకృష్ణ, సోమశేఖర్, భగవంత్‌రెడ్డి, రవి, రమేష్ రాములు, కోటేశ్వరరావు, లహరి, సూరి, ప్రేమ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చందానగర్‌లో ట్రాన్స్‌జెండర్ల సర్వే

చందానగర్, మే6 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ కాలనీ, రాజీవ్ గృహకల్పలలో మంగళవారం చందానగర్ పోలీసులు ట్రాన్స్ జెండర్ సర్వే నిర్వహించారు. కాలనీలో ఉండే ట్రాన్స్‌జెండర్ల ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ఇంట్లో ఎంతమంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు, ఏం పని చేస్తున్నారు, ఎంతకాలం నుంచి ఇక్కడ ఉంటున్నారు అనే వివరాలను సేకరించి వారి ఆధార్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చందానగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమాచారం తెలుసుకునేందుకే ఈ సర్వే చేస్తున్నామని, ఇందుకు వారు సహరించాలని కోరారు.



ఫిరోజ్‌గూడలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తాం

బాలానగర్, మే 6(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం ఉదయం డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో పర్యటించి స్థానికులను కలిసి సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డ్రైనేజీ లైన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

- అధికారులకు సూచించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, మే 6(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని కమల ప్రసన్ననగర్ కాలనీలో వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి మంగళవారం కార్పొరేటర్ రోజాదేవి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికారులతో కలిసి స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించామన్నారు. ప్రసన్ననగర్ రోడ్ నంబర్ 12, 13లలో సీవరేజ్ లైన్లు చిన్నవిగా ఉండటంతో తరుచూ మురుగునీరు రోడ్లపై పారుతుందని.. కొత్తలైన్లు వేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, నిఖిల్, కాలనీ అధ్యక్షుడు శేఖర్, రాఘవులు, ఆంజనేయులు, రాజు, శ్రీశైలంగౌడ్, రాము, తిరుపతి, బండప్ప తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అల్లాపూర్, మే 6(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ సబీహ బేగం మంగళవారం పరిశీలించారు. వివేకానంద నగర్ రోడ్డు నెం.8, 9, 10, 11లలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో తమ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చేసిన కృషి ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు, స్థానికులు పాల్గొన్నారు.



జేసీబీతో ఫ్రీ లెఫ్ట్ పనులు చేస్తున్న సిబ్బంది

జేఎన్‌టీయూ వద్ద ఫ్రీ లెఫ్ట్ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ సర్కిల్‌లో ఫ్రీ లెఫ్ట్‌కు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. కొన్నేళ్లుగా హైటెక్‌సిటీ నుంచి వచ్చే వాహనాలు జేఎన్‌టీయూ వద్ద మియాపూర్ వైపు ఫ్రీ లెఫ్ట్ తీసుకునేందుకు ఇబ్బందిగా ఉంది. ఈ మేరకు జడ్సీ అపూర్వ్ చౌహాన్ మంగళవారం ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వెంకన్న, ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో జానయ్యతో కలిసి పరిశీలించారు. జేఎన్‌టీయూ గోడ మూలమలుపు వద్ద ఉన్న అడ్డంకులను తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వాహన దారులు ఇక సాఫీగా యూ టర్న్ తీసుకోవచ్చని జడ్సీ తెలిపారు.

వేసవిలో మొక్కలు నాటుతారా?

- కాంట్రాక్టర్‌కు లబ్ధిచేకూర్చడం కోసమేననే విమర్శలు
- నిర్వహణ లేక ఎండిపోతున్న మొక్కలు
- ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- మండిపడుతున్న స్థానికులు



సరైన నిర్వహణ లేకపోవడంతో పాలిథిన్ సంచుల్లోనే ఎండిపోతున్న మొక్కలు

అల్లాపూర్, మే 6(ఆంధ్రజ్యోతి): ఓ వైపు తాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం పార్కులో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లోని రాక్ గార్డెన్ పార్కులో అధికారులు గత నెలలో పూల మొక్కలు తీసుకొచ్చి కొన్నింటిని నాటారు. మిగతా వాటిని పార్కులోనే పక్కన వదిలేశారు. అయితే ఇళ్లలోకి వాడుకునేందుకు ట్యాంకర్ల మీద ఆధారపడుతున్న తరుణంలో ఇలా మొక్కలు ఎందుకు నాటుతున్నారు, అసలు ఈ ఎండలకు మొక్కలు అంటుకుంటాయా? అన్న సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. కేవలం మొక్కల కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చేందుకే అధికారులు ఇలాంటి పనులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తీసుకొచ్చిన మొక్కలు ఎండిపోయినందున సదరు కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించొద్దని లేదా వాటిని వెనక్కు పంపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పవర్‌లిఫ్టింగ్ విజేతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 6(ఆంధ్రజ్యోతి): యువత క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేట్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ విభాగంలో మూసాపేట, అంబేడ్కర్‌నగర్‌కు చెందిన పాతపల్లి శివకుమార్ 59కేజీల కేటగిరీలో మొదటి స్థానంలో, 66 కేజీల విభాగంలో రమేశ్ యాదవ్ ద్వితీయ స్థానంలో, 115 కేజీల విభాగంలో ప్రదీప్‌యాదవ్ సిల్వర్ మెడల్ సాధించడంతో వారిని ఎమ్మెల్యే అభినందించారు. జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనబరచాలని వారికి సూచించారు. కూకట్‌పల్లిలో అన్ని రకాల క్రీడలను ప్రోత్సహిస్తున్నామని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం పతకాలు సాధించిన వారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట అంబేడ్కర్‌నగర్ అధ్యక్షుడు పాతర్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ జూపల్లి

కార్పొరేటర్ కుమారుడి పెళ్లికి రావాలని కేటీఆర్‌కు ఆహ్వానం

కూకట్‌పల్లి, మే 6(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మంగళవారం కలిశారు. నందినగర్‌లో ఉన్న కేటీఆర్ నివాసంలో కలిసి కార్పొరేటర్ జూపల్లి కుమారుడు వివాహానికి రావాలని ఆహ్వానించారు.

పాన్‌షాప్‌లో గంజాయి చాక్లెట్ల విక్రయం

- నిందితుడి అరెస్టు

బాలానగర్, మే6(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా పాన్‌షాప్‌లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని బాలానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని రంగారెడ్డి నగర్‌లో బికాస్‌దాస్ (38) అనే వ్యక్తి ఓం సాయిరాం పేరుతో పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం ఆశపడి గంజాయి చాక్లెట్లను విక్రయించడం మొదలుపెట్టాడు. ఇతడి వ్యవహారంపై పోలీసులకు సమాచారం అందడంతో పాన్‌షాప్‌పై మంగళవారం సాయంత్రం దాడి చేశారు. షాప్‌లో దొరికిన 59 (310గ్రాములు) గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. బికాస్‌దాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం అధికారులు

బొటానికల్ గార్డెన్‌లో దశాబ్ది ఉత్సవాలు ప్రారంభం

గచ్చిబౌలి, మే 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ) దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు. కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్‌లో సంస్థ వైస్ ఛైర్మన్ జి.చంద్రశేఖర్‌రెడ్డి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అడవుల అభివృద్ధి, ఎకో టూరిజం, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, సీఎస్ఆర్ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. అనరంతరం దశాబ్ది ఉత్సావాలకు సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. పది రోజుల పాటు ఉత్సావాలు కొనసాగుతాయని, ఇందులో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించన్నుట్లు వివరించారు. 10కె వాక్, వెదురు ఉత్పత్తుల ప్రదర్శన, యూకలిప్టస్ మేళా, ఎకో టూరిజం డే, చందన సదస్సులు వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి 108 లీటర్లతో క్షీరాభిషేకం

భెల్‌కాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రధాన ఘట్టాన్ని నిర్వహించారు. స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి నేటికి 57 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం విశేషపూజలు జరిగాయి. నిత్య హోమం, లక్ష్మీశ్రీవెంకటేశ్వర ప్రత్యేక మూలమంత్రహోమం, వేంకటేశ్వర స్వామి మూల విగ్రహానికి 108 లీటర్లతో క్షీరాభిషేకం, పంచాంమృతాభిషేకం, గంధాభిషేకం తదితర అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి దివ్య మూర్తులకు బంగారు తిరునామం, బంగారు హస్త అలంకరణలు శాస్త్రోత్తంగా జరిగాయి. యాగశాలలో మహాసుదర్శన హోమం, సుందరకాండ హోమం చేశారు. సుగంధ పుష్పాలతో అలంకరించిన వాహనంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి ఊరేగించారు శ్రీనివాసుని కల్యాణం కన్నుల పండువగా జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చందానగర్, మే 6(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియన వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. అలీండ్ కంపెనీ కార్యాలయం ఎదురుగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు సుమారు 65 సంవత్సరాల వయసున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


వార్షికోత్సవాలకు ముస్తాబైన ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం

నేటి నుంచి ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ 3వ వార్షికోత్సవాలు ఈ నెల 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు విజయ్‌కుమార్ చౌదరి తెలిపారు. ఆలయ నిర్మాణ దాత, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఉదయం 6.30 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు స్వామి వార్ల శాంతి కల్యాణం, 9న మధ్యాహ్నం అన్న సమారాధన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నేడు వాసవీకన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం అమ్మవారి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు పంచామృత అభిషేకం, 10 గంటలకు సాముహిక కుంకుమార్చన, 11 గంటలకు గణపతి హోమం, మధ్యాహ్నం 12.30 గంటలకు అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయాలని కోరారు.


వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు


అకిరీనందన్‌ను అభినందిస్తున్న డిపో డీఎం హరి, ఏఎస్ఎం శ్రీలత

క్రీడాకారుడికి అభినందన

ఫతేనగర్, మే 6(ఆంధ్రజ్యోతి): అవకాశం కల్పిస్తే యువత అద్భుతాలు సృష్టిస్తారని కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో డీఎం శ్రీహరి అన్నారు. కూకట్‌పల్లి ఆర్టీసీకి డిపోకు చెందిన కండక్టర్ బి.మోహన్ కుమారుడు బానోతు అకిరీనందన్ ఇటీవల మొరాకో దేశంలో జరిగిన అంతర్జాతీయ పారా అథ్లెటిక్ 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. పతకం సాధించిన సందర్భంగా మోహన్ తన కుమారుడిని డిపో డీఎంకు పరిచయం చేయగా డీఎం నందన్‌ను ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ

- చందానగర్ సర్కిల్ పరిధిలోని కాలనీల్లో పేరుకుపోతున్న చెత్త
- పట్టించుకోని అధికారులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు


చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ సమీపంలో పేరుకుపోయిన చెత్త


రోడ్డుపై చెత్త వేస్తున్న మహిళ

చందానగర్, మే 6(ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్-21 పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల్లో పారిశుధ్యం పడకేసింది. రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోయింది. వేసవిలో గాలి తేలిక కావడంతో పాటు సుడిగాలితో చెత్త ఇళ్లలోకి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. చందానగర్ సర్కిల్‌లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య, ప్రజారోగ్య అధికారి(ఏఎంహెచ్‌ఓ) పర్యవేక్షణ లోపం, శానిటేషన్ సూపర్‌వైజర్ నిర్లక్ష్యం కారణంగా సిబ్బంది, కార్మికులు సరిగా విధులు నిర్వహించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప పారిశుధ్య వ్యవస్థ మెరుగుపడే అవకాశం లేదు. సర్కిల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి దీనిపైనే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. అయినప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదు. దీనికి తోడు పారిశుధ్య నిర్వహణ కోసం కొన్ని రోడ్ల బాధ్యతలు ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ సైతం చెత్త సేకరణ సరిగా చేయడం లేదు. రోడ్డు పక్కన ఉన్న చెత్తను సైతం తొలగించకపోవడంతో కుప్పలుగా పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది.

హుడా కాలనీ-ఫేజ్ 1, 2లలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉండటంతో ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయని.. దీంతో తమకు కంటిమీద కునుకు లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు ఎంత కృషి చేసినా పనులు మాత్రం అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



ప్రమాదానికి కారణమైన కారు

కారు ఢీకొని బాలుడి మృతి

నిజాంపేట, మే 6(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై వెళ్తున్న బాలుడిని అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో బాలుడు మృతిచెందిన ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా రాజుగోపాలంకు చెందిన సూరిబాబు కుమారుడు అనిల్ (3) మంగళవారం సాయంత్రం 4.30లకు మధురానగర్ క్రాస్‌రోడ్డులో నడుస్తుండగా అతి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కారు డ్రైవర్ సమీపంలో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన వైద్యులు బాలుడు మృతిచెందినట్లు వెల్లడించారు. బాలుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, మే 6(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నగరంలోనే ముందువరుసలో నిలుపుతామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి డివిజన్‌లోని స్రింగ్ వ్యాలీ కాలనీలో రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి గాంధీ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

హైదర్‌నగర్, మే 6(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ధ్యేయమని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో రూ2.48 కోట్లతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుకుని పరిష్కరిస్తున్నామని, మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పనులు త్వరగా ప్రారంభించి నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈస్ట్ సాయినగర్, మొగులమ్మబస్తీ, పీజేఆర్ నగర్, దత్తాత్రేయనగర్, శంషిగూడ, ఇంద్ర హిల్స్, హెచ్ఎంటీ శాతవాహననగర్, జయనగర్‌లలో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

చందానగర్‌లో ట్రాన్స్‌జెండర్ల సర్వే

చందానగర్, మే6 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ కాలనీ, రాజీవ్ గృహకల్పలలో మంగళవారం చందానగర్ పోలీసులు ట్రాన్స్ జెండర్ సర్వే నిర్వహించారు. కాలనీలో ఉండే ట్రాన్స్‌జెండర్ల ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ఇంట్లో ఎంతమంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు, ఏం పని చేస్తున్నారు, ఎంతకాలం నుంచి ఇక్కడ ఉంటున్నారు అనే వివరాలను సేకరించి వారి ఆధార్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చందానగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమాచారం తెలుసుకునేందుకే ఈ సర్వే చేస్తున్నామని, ఇందుకు వారు సహరించాలని కోరారు.


ఫిరోజ్‌గూడలో పర్యటిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తాం

బాలానగర్, మే 6(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం ఉదయం డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో పర్యటించి స్థానికులను కలిసి సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ వలసదారులపై చర్యలు తీసుకోండి

- తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నేత మాధవరం కాంతారావు

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): అక్రమంగా దేశంలో ఉంటున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాలపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్‌తో కలిసి మంగళవారం కూకట్‌పల్లి మండల తహసీల్దార్ స్వామి నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భద్రత విషయంలో ప్రభుత్వానికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. మండలం పరిధిలోని రెవెన్యూ గ్రామాల వారీగా జల్లెడ పట్టి అక్రమ వలసదారులు తక్షణమే దేశం విడిచివెళ్లేలా కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్స పవన్‌కుమార్, గోపీకృష్ణ, సోమశేఖర్, భగవంత్‌రెడ్డి, రవి, రమేష్ రాములు, కోటేశ్వరరావు, లహరి, సూరి, ప్రేమ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేస్తున్న మాధవరం కాంతారావు


జేసీబీతో ఫ్రీ లెఫ్ట్ పనులు చేస్తున్న సిబ్బంది

జేఎన్‌టీయూ వద్ద ఫ్రీ లెఫ్ట్ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, మే 6(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ సర్కిల్‌లో ఫ్రీ లెఫ్ట్‌కు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. కొన్నేళ్లుగా హైటెక్‌సిటీ నుంచి వచ్చే వాహనాలు జేఎన్‌టీయూ వద్ద మియాపూర్ వైపు ఫ్రీ లెఫ్ట్ తీసుకునేందుకు ఇబ్బందిగా ఉంది. ఈ మేరకు జడ్సీ అపూర్వ్ చౌహాన్ మంగళవారం ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వెంకన్న, ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో జానయ్యతో కలిసి పరిశీలించారు. జేఎన్‌టీయూ గోడ మూలమలుపు వద్ద ఉన్న అడ్డంకులను తొలగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వాహన దారులు ఇక సాఫీగా యూ టర్న్ తీసుకోవచ్చని జడ్సీ తెలిపారు.


డ్రైనేజీ లైన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

- అధికారులకు సూచించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, మే 6(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని కమల ప్రసన్ననగర్ కాలనీలో వాటర్‌వర్క్స్ అధికారులతో కలిసి మంగళవారం కార్పొరేటర్ రోజాదేవి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికారులతో కలిసి స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించామన్నారు. ప్రసన్ననగర్ రోడ్ నంబర్ 12, 13లలో సీవరేజ్ లైన్లు చిన్నవిగా ఉండటంతో తరుచూ మురుగునీరు రోడ్లపై పారుతుందని.. కొత్తలైన్లు వేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక, నిఖిల్, కాలనీ అధ్యక్షుడు శేఖర్, రాఘవులు, అంజనేయులు, రాజు, శ్రీశైలంగౌడ్, రాము, తిరుపతి, బండప్ప తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

సీసీ రోడ్డు పనుల పరిశీలన

అల్లాపూర్, మే 6(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ సబీహ బేగం మంగళవారం పరిశీలించారు. వివేకానంద నగర్ రోడ్డు నెం.8, 9, 10, 11లలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో తమ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చేసిన కృషి ఫలించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినాయకరావు, స్థానికులు పాల్గొన్నారు.

పాన్‌షాప్‌లో గంజాయి చాక్లెట్ల విక్రయం

- నిందితుడి అరెస్టు

బాలానగర్, మే6(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా పాన్‌షాప్‌లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని బాలానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని రంగారెడ్డి నగర్‌లో బికాస్‌దాస్ (38) అనే వ్యక్తి ఓం సాయిరాం పేరుతో పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం ఆశపడి గంజాయి చాక్లెట్లను విక్రయించడం మొదలుపెట్టాడు. ఇతడి వ్యవహారంపై పోలీసులకు సమాచారం అందడంతో పాన్‌షాప్‌పై మంగళవారం సాయంత్రం దాడి చేశారు. షాప్‌లో దొరికిన 59 (310గ్రాములు) గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. బికాస్‌దాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేసవిలో మొక్కలు నాటుతారా?

- కాంట్రాక్టర్‌కు లబ్ధిచేకూర్చడం కోసమేననే విమర్శలు
- నిర్వహణ లేక ఎండిపోతున్న మొక్కలు
- ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- మండిపడుతున్న స్థానికులు

అల్లాపూర్, మే 6(ఆంధ్రజ్యోతి): ఓ వైపు తాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం పార్కులో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లోని రాక్ గార్డెన్ పార్కులో అధికారులు గత నెలలో పూల మొక్కలు తీసుకొచ్చి కొన్నింటిని నాటారు. మిగతా వాటిని పార్కులోనే పక్కన వదిలేశారు. అయితే ఇళ్లలోకి వాడుకునేందుకు ట్యాంకర్ల మీద ఆధారపడుతున్న తరుణంలో ఇలా మొక్కలు ఎందుకు నాటుతున్నారు, అసలు ఈ ఎండలకు మొక్కలు అంటుకుంటాయా? అన్న సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. కేవలం మొక్కల కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చేందుకే అధికారులు ఇలాంటి పనులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తీసుకొచ్చిన మొక్కలు ఎండిపోయినందున సదరు కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించొద్దని లేదా వాటిని వెనక్కు పంపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


సరైన నిర్వహణ లేకపోవడంతో పాలిథిన్ సంచుల్లోనే ఎండిపోతున్న మొక్కలు


వేసవి శిబిరానికి హాజరైన చిన్నారులు

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నిజాంపేట్, మే 6(ఆంధ్రజోతి): ప్రగతినగర్‌లోని సుందరయ్య భవనంలో చిన్న పిల్లలకు వేసవి శిక్షణ శిబిరం మొదలైంది. ఈ క్యాంప్‌ను మంగళవారం సాధనాల వెంకటస్వామి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు తమ పాఠశాల తరగతి గదిలో విద్యతో పాటు సామాజికంగా, మానసికంగా ఎదగడానికి పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. భవిష్యత్ తరాల విజ్ఞాన వారసత్వ సంపద మీరేనని పిల్లలకు ఉద్బోధించారు. పిల్లల మానసిక ఉల్లాసం కోసం, ఉత్తేజాన్ని అందించేందుకు ప్రగతి చిల్డ్రన్స్ క్లబ్ ద్వారా అనేక రకాల ఆటలు, పాటలతో ఈ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్టు సుందరయ్య భవనం నిర్వహణ కమిటీ కన్వీనర్ సీహెచ్ చారి తెలిపారు. సమ్మర్ క్యాంపులో 70 మంది పిల్లలు పాల్గొన్నారు. మహిళా సాధికారిక వేదిక సభ్యురాలు రోజారాణి, నాగమణి, పావని, పల్లవి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పార్కులోని చెత్తను శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బంది


శుభ్రం చేయడంతో అద్దంలా కనిపిస్తున్న పార్కు

చిల్డ్రన్స్ పార్కులో చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిజాంపేట్, మే 6 (ఆంధ్రజ్యోతి): 'అస్తవ్యస్తంగా చిల్డ్రన్స్ పార్కు' అనే శీర్షికన కేఆర్‌సీఆర్ హరితవనం కాలనీలోని పార్కుపై ఈనెల 3వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించారు. చిల్డ్రన్స్ పార్కులో చెత్త పేరుకు పోవడంపై మున్సిపల్ మేనేజర్ పవన్ కుమార్ పారిశుధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే శుభ్రపర్చాలని ఆదేశించారు. దీంతో సిబ్బంది అక్కడున్న చెత్తను ఎత్తి తరలించారు. అదే విధంగా పార్కులో పిల్లలు ఆడుకునే పరికరాలను శుభ్రం చేసి పార్కు మొత్తం శుభ్రంగా చేశారు.


వేసవి శిబిరానికి హాజరైన చిన్నారులు

వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నిజాంపేట్, మే 6 (ఆంధ్రజోతి) : ప్రగతినగర్‌లోని సుందరయ్య భవనంలో చిన్న పిల్లలకు వేసవి శిక్షణ శిబిరం మొదలైంది. ఈ క్యాంప్‌ను మంగళవారం సాధనాల వెంకటస్వామి నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు తమ పాఠశాల తరగతి గదిలో విద్యతో పాటు సామాజికంగా, మానసికంగా ఎదగడానికి పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. భవిష్యత్ తరాల విజ్ఞాన వారసత్వ సంపద మీరేనని పిల్లలకు ఉద్బోధించారు. పిల్లల మానసిక ఉల్లాసం కోసం, ఉత్తేజాన్ని అందించేం దుకు ప్రగతి చిల్డ్రన్స్ క్లబ్ ద్వారా అనేక రకాల ఆటలు, పాటలతో ఈ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్టు సుందరయ్య భవనం నిర్వహణ కమిటీ కన్వీనర్ సీహెచ్ చారి తెలిపారు. సమ్మర్ క్యాంపులో 70 మంది పిల్లలు పాల్గొన్నారు. మహిళా సాధికారిక వేదిక సభ్యురాలు రోజారాణి, నాగమణి, పావని, పల్లవి, తల్లిదండ్రులు ఇతర మిత్రులు పాల్గొన్నారు.

తాగునీటి లీకేజీలు పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, మే 6(ఆంధ్రజ్యోతి):అసలే వేసవి కాలం.. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే లీకేజీలను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లోని జీడిమెట్ల గ్రామం సరోజనీ గార్డెన్ ప్రహరీ పక్కనే ఉన్న మంజీరా పైప్‌లైన్ వాల్వ్ నుంచి నీరు లీకేజీ అవుతోంది. రోజూ నీరు విడుదలైన సమయంలో వాల్వ్ నుంచి నీరు లీకేజీ అవుతూ ఆ ప్రాంతం మడుగును తలపిస్తోందని స్థానికులు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాల్వ్ లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.


నీరు లీకేజీ అవుతున్న వాల్వ్

'కార్మికులకు అన్యాయం జరిగితే సహించం'

షాపూర్‌నగర్, మే 6(ఆంధ్రజ్యోతి):కార్మికులకు అన్యాయం జరిగితే సహించేదిలేదని కార్మిక నాయకుడు రవి అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లో తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్మికునికి రావాల్సిన జీతం అందజేశారు. జీడిమెట్ల ఇండస్ట్రీస్ ఏరియాలోని ఎస్‌వీఎస్ కంపెనీలో నరేష్ అనే కార్మికుడు కొన్నేళ్లుగా పనిచేస్తున్నాడు. కంపెనీ యాజమాన్యం నరేష్‌కు గత మార్చి నెల జీతం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండటంతో డ్యూటీ మానేశాడు. జీతం గురించి పలుమార్లు యాజమాన్యం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే కంపెనీ వద్దకు వెళ్లి యాజమాన్యంతో చర్చించి కార్మికుడికి నెల జీతం ఇప్పించాడు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు

● కేంద్రాల వద్దే పోషకాహారం సరఫరా

పేట్ బషీరాబాద్, మే 6 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం నుంచి సెలవులు మొదలయ్యాయి. ఈనెల 31వ తేదీ వరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అయితే, సెలవుల్లోనూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం సరఫరా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కుత్బుల్లాపూర్ ఐసీడీఎస్ పరిధిలోని కేంద్రాలకు ఎప్పటి మాదిరిగానే గుడ్లు, పోషకాహారాలను సెంటర్ల వద్దే అందజేస్తామని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు.

కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లు

● ప్రమాదాలకు గురవుతున్న మూగజీవాలు
● పట్టించుకోని అధికారులు



గాజులరామారం, మే 6(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచె లేకపోవడంతో మూగజీవాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. గాజులరామారం డివిజన్ మహాదేవపురం చౌరస్తాలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ విద్యుత్ తీగలు చేతికి అందేంత ఎత్తులో ఉన్నాయి. దీంతో మేత మేసే క్రమంలో అక్కడికి వెళ్లిన గేదెలు, ఆవులు, మేకలు వంటివి విద్యుత్ షాక్‌కు గురవుతున్నాయి. గతంలో మూడు మేకలు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మేసేందుకు వెళ్లి విద్యుత్ వైర్‌కు తాకి షాక్‌కు గురయ్యాయి. వర్షం వచ్చినపుడు ఈ తీగల నుంచి మంటలు వస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కారు ఢీకొని బాలుడి మృతి

నిజాంపేట, మే 6(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై వెళ్తున్న బాలుడిని అతి వేగం దూసుకొచ్చిన కారు ఢీకొనడంతో మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం... ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లా రాజుగోపాలంకు చెందిన సూరిబాబు కుమారుడు అనిల్ (3) మంగళవారం సాయంత్రం 4.30లకు మధురానగర్ క్రాస్‌రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా అతి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. బాలుడిన వెంటనే కారు డ్రైవర్ బాలుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించాడు. బాలుడికి వైద్యపరీక్షలు చేసిన డాక్టర్లు అతడు చనిపోయినట్టు వెల్లడించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బాలుడి మృతదేహం

బస్సెక్కాలంటే.. ఎండాల్సిందే!

● బస్టాపుల్లో షెల్టర్ల కరువు
● రోజురోజుకూ ఉగ్రరూపం దాలుస్తున్న భానుడు
● ఎండలోనే బస్సుల కోసం జనం పడిగాపులు
● షెల్టర్ల నిర్మాణంపై దృష్టి పెట్టని ఆర్టీసీ, జీహెచ్‌ఎంసీ అధికారులు


సాయిబాబానగర్ చౌరస్తాలో బస్సు షెల్టర్ లేక ఎండలోనే వేచి ఉన్న ప్రయాణికులు


గాజులరామారం చిల్డ్రన్స్ ఆస్పత్రి వద్ద రోడ్డుపైనే..

షాపూర్‌నగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): ఒకపక్క భానుడి భగభగలు.. మరోపక్క బస్టాపుల్లో షెల్టర్లు లేక ఎండలోనే వేగిపోతూ ప్రయాణికులు బస్సుల కోసం వేసి చూస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు లేక విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి అవసరమైన చోట బస్‌షెల్టర్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.


జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వద్దగల బస్‌షెల్టర్‌లో లేని బెంచీలు

ఉన్నవి తొలగించి.. కొత్తవి ఏర్పాటు చేయకుండా..

రోడ్డు విస్తరణ పేరుతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని బస్ షెల్టర్లను తొలగించిన అధికారులు వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయలేదు. దీంతో బస్టాప్ వద్ద నడిరోడ్డుపై లేదా సమీపంలోని చెట్ల కింద, షాపుల నీడలో నిలబడి ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది. నియోజకవర్గంలోని షాపూర్‌నగర్, సూరారం, గాజులరామరారం ప్రధాన రహదారి, చింతల్, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాల్లో రోడ్డు విస్తరణలో భాగంగా పలు చోట్ల బస్‌షెల్టర్లను తొలగించిన అధికారులు.. విస్తరణ పూర్తయ్యాక వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు చేయకపోవడంతో బస్సుల కోసం గంటల తరబడి ఎండలోనే వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూరారం ప్రధాన రహదారి సాయిబాబానగర్ చౌరస్తాలో అయితే రోడ్డుకు ఇరువైపులా ఉన్న బస్‌షెల్టర్లను రెండేళ్ల క్రితం తొలగించి ఇప్పటి వరకు కొత్తవి ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు, వృద్ధులుఎండ, వానలోనే వేచి ఉండాల్సి వస్తోంది. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న బస్ షెల్టర్‌లో కూర్చోడానికి బెంచీలు లేక గంటల కొద్దీ నిలబడే వేచి ఉండాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు మాత్రం బస్ షెల్టర్ల ఏర్పాటుకు స్థలం లేదని, రెవెన్యూ అధికారులు స్థలం చూపించాలని అంటున్నారు. ఇప్పటికైనా ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైన చోట బస్‌షెల్టర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

గంటల తరబడి ఎండలోనే..



గాజులరామారం రూట్‌లో బస్సులు తక్కువ. బస్సులు కోసం ఎండలోనే గంటల కొద్దీ వేచిఉండాల్సి వస్తోంది. ఈ రోడ్డులోని చిల్డ్రన్స్ కేర్ ఆస్పత్రి వద్ద గతంలో బస్‌షెల్టర్ ఉండేది. దానిని తొలగించడంతో ప్రస్తుతం బస్‌షెల్టర్ లేక రోడ్డుపైనే వేచిఉండాల్సి వస్తోంది. ఎండా, వానలను ఎదుర్కొని బస్ ఎక్కాల్సి వస్తోంది. అధికారుకులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదు.

- సీహెచ్. బుచ్చయ్య, సంజయ్‌గాంధీనగర్

పలుచోట్ల స్థలం సమస్య

కొన్నిచోట్ల షెల్టర్లు లేనిమాట వాస్తవమే. ఉన్న వాటిలో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం. కొన్నిచోట్ల స్థలం సమస్య ఉంది. షాపుల ముందు ఏర్పాటు చేస్తుంటే షాపుల యజమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు బస్ షెల్టర్లకు స్థలం కేటాయిస్తే కొత్తవి నిర్మిస్తాం.

- సత్యనారాయణ, జీడిమెట్ల డిపో మేనేజర్



జన్మదిన శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న షాపూర్‌నగర్ మార్కెట్ డైరెక్టర్ గాదె వినోద్.

- (షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి)

ఘనంగా కొలన్ హన్మంత్‌రెడ్డి జన్మదినం

పేట్‌బషీరాబాద్, మే 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో హన్మంత్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నరెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి తదితరులు పాల్గొని హన్మంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యేతో మున్నూరు కాపు సంఘం సభ్యులు

మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తా: ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, మే 6(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మున్నూరు కాపుసంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమితులైన లక్ష్మీనారాయణ, మున్నూరు కాపు సంఘం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను పేట్‌బషీరాబాద్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, మున్నూరు కాపు సంఘం సభ్యులకు ఎంతో రుణపడి ఉంటానని, సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని ఎనిమిది డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన సంఘాల కార్యవర్గాల సభ్యులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

జీడిమెట్ల,మే6(ఆంధ్రజ్యోతి):ప్రేమ విఫలమై యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ వివేకానందనగర్‌లో ఎస్. డానియల్ (19) తన తల్లి ఎస్తేరు రాణితో కలిసి నివాసం ఉంటున్నాడు. జీడిమెట్లలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్న ఇతను కొంత కాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. ఆమె ఇతని ప్రేమను నిరాకరించడంతో సో మవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేర కు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.


డానియల్ (ఫైల్)

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

● కాలిపోయిన విలువైన వస్తువులు

జీడిమెట్ల, మే6 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం సంభవించి ఇంట్లోని విలువైన వస్తువులు కాలిపోయాయి. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్‌పల్లి జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయంలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న వెంకన్న జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 13 లో నివాసం ఉంటున్నాడు. ఇతని భార్య అమీనా కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తోంది. కాగా, మంగళవారం ఉదయం 5 గంటలకు ఇంటికి తాళం వేసి తమ సొంతూరు కొడగండ్లకు కుటుంబ సమేతంగా బయలు దేరారు. ఆరు గంటల సమయంలో పక్కంటి వారు వెంకన్నకు ఫోన్ చేసి మీ ఇంటి నుంచి పొగ వస్తోందని చెప్పారు. వెంటనే వారు ఇంటికి తిరిగి వచ్చి చూడగా, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు ఏర్పడి విలువైన వస్తువులు కాలిపోయి ఉన్నాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కాలిపోయిన ఇంటి గుమ్మం

కుమార్తెను చూసి వస్తానని వెళ్లిన తల్లి అదృశ్యం

నిజాంపేట, మే 6(ఆంధ్రజ్యోతి): హాస్టల్‌లో ఉంటున్న కుమార్తెను చూసి వస్తానని వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. ప్రగతినగర్‌లో నివాసం ఉంటున్న యోముల యాదమ్మ (37) పారిశుధ్య కార్మికురాలు. ప్రగతినగర్‌లోని ప్రగతి హాస్టల్ ఉంటున్న తన కుమార్తెను చూసి వస్తానని మంగళవారం ఇంటి నుంచి వెళ్లిన యాదమ్మ తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


యాదమ్మ

వీడియో తీసిన ప్రభుత్వ భూములు ఎక్కడ?

● గతంలో తీయించిన తహసీల్దార్ గౌతమ్‌కుమార్
● ఆయన బదిలీతో వాటిని చెరబట్టి విక్రయించిన కబ్జాదారులు

గాజులరామారం, మే 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను ఎవ్వరూ కబ్జా చేయకుండా గత కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ప్రభుత్వ భూములన్నింటినీ వీడియోలు తీయించి రికార్డుల్లో భద్రపరిచారు. ఆయన ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి బదిలీ కాగానే వేలకోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో కబ్జాదారులు పాగా వేసి దర్జాగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. సర్వే నెంబర్ 342, 329, 307, 12లలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమై కబ్జాదారుల పేర్లమీదనే బస్తీలు వెలిశాయి. గౌతమ్‌కుమార్ తర్వాత కుత్బుల్లాపూర్ మండలానికి తహసీల్దార్లుగా వచ్చిన వారు ఈ భూముల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కబ్జాదారులు ఇచ్చే తాయిలాలకు ఆశపడి వారికే వత్తాసు పలకడంతో కబ్జాదారులు రాత్రి, పగలనే తేడా లేకుండా అక్రమ నిర్మాణాలను నిర్మించి లక్షల రూపాయలకు అమ్ముకున్నారు. కబ్జాదారులు ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టడం, ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు కూల్చివేయడం గాజులరామారంలోని దేవేందర్‌నగర్ ప్రాంతంలో నిత్యకృత్యమైంది. ముఖ్యంగా కైసర్‌నగర్, దేవేందర్‌నగర్, రావినారాయణరెడ్డినగర్, మిథిలానగర్, లాల్‌సాబ్‌గూడకు వెళ్లే రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమి, కట్టమైసమ్మబస్తీలో కబ్జాదారులు పాగా వేసి ప్రభుత్వ భూములన్నింటినీ ఇప్పటికే ఊడ్చేశారు. అయితే, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకే అప్పట్లో వీడియోలు తీసి భద్రపర్చారని, సదరు అధికారి బదిలీపై వెళ్లగానే ఆ వీడియోలు తీసిన భూములన్నీ కబ్జాకు గురై ఇప్పుడు కనిపించకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.


ప్రభుత్వ భూములను వీడియో తీయిస్తున్న తహసీల్దార్ గౌతమ్ కుమార్ (ఫైల్)

'ఉన్నతాధికారులు పరిశీలిస్తే మేలు'

ఉన్నతాధికారులు కలుగజేసుకుని వీడియో తీయించిన భూములను పరిశీలిస్తే ఎక్కడెక్కడ ఎన్ని భూములు కబ్జా అయ్యాయో... ఎవరెవరు ఆ భూముల్లో పాగా వేశారో తెలుసుకునే అవకాశముంటుందని స్థానికులు తెలుపుతున్నారు. ముఖ్యంగా కైసర్‌నగర్‌లో కబ్జాదారుడు క్వారీలను పూడ్చి అక్రమంగా గదులు నిర్మించాడు. వాటిపై కోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఉందని రాసి అధికారులను పక్కదారి పట్టిస్తున్నాడు. ఇప్పటికే ఆ కబ్జాదారుడిపై పదుల సంఖ్యలో పోలీసు కేసులున్నా... ఎవ్వరు ఏమీ చేయలేరన్న ధీమాతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నాడనే ఆరోపణలున్నాయి.

ఆన్‌ఆఫ్ లేక.. పగలంతా వెలుగులు



కుత్బుల్లాపూర్ (131) డివిజన్‌లోని ద్వారకానగర్ కాలనీలో వీధిలైట్లు పగలంతా వెలుగుతూనే ఉంటున్నాయి. స్ట్రీట్‌లైట్లకు ఆన్‌ఆఫ్ స్విచ్ లేకపోవడంతో రోజంతా వెలుగుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. 15 రోజులుగా ఇదే పరిస్థితి ఉందని తెలిపారు. కాలనీలో 20 వరకు స్తంభాలకు రోజంతా లైట్లు వెలుగుతున్నాయి. మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. వెంటనే ఈ లైట్లకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు బిగించాలని స్థానికులు కోరుతున్నారు.

-కుత్బుల్లాపూర్, మే6 (ఆంధ్రజ్యోతి)





బాబోయ్.. భౌభౌలు

● కాలనీలు, బస్తీల్లో వీధికుక్కల బెడద ● వెంటపడి దాడి

కుత్బుల్లాపూర్, మే 6 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో వీధి కుక్కల బెడత తీవ్రంగా ఉంది. గ్రామ సింహాలు గుంపులుగా తిరుగుతూ రోడ్లపై రాకపోకలు సాగించే వారి వెంట మరీ కరుస్తున్నాయి. వేసవి సెలవులు కావడంతో పిల్లలు ఆడుకునేందుకు రోడ్లపైకి వచ్చేందుకు జంకుతున్నారు. కుక్కలు రాత్రి సమయంలో రోడ్డుపై తిరుగుతూ ద్విచక్ర వాహనాల వెంటపడుతుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని కాలనీల ప్రజలు చెప్తున్నారు. ప్రధానంగా బాపూనగర్‌లోని తాత హోటల్, రోడ్ నెంబర్ 1, వెంకటేశ్వరనగర్‌లోని రోడ్ నెంబర్ 8,9, చెరుకుపల్లి కాలనీలోని పోచమ్మ ఆలయం, పద్మానగర్ ఫేజ్-2లోని శ్మశాన వాటిక, ఫేజ్-1లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, వాజ్‌పాయినగర్‌లోని మొదటి రోడ్డులో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. అదే విధంగా నవోదయనగర్, చింతల్‌లోని శ్రీరేణుకాఎల్లమ్మ ఆలయం, కాకతీయనగర్ మార్కెట్ సమీపంలోనూ కుక్కలు సంచరిస్తున్నాయి. కాలనీల్లో కుక్కల బెడదను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి కాలనీలు, బస్తీలో వీధి కుక్కల బెడదను నివారించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.


వెంకటేశ్వరనగర్‌లో..


బాపూనగర్ రోడ్డుపై కుక్కల గుంపు

గంజాయి చాక్లెట్ల విక్రేత అరెస్టు

బాలానగర్, మే6(ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడు కాకుండా పాన్‌షాప్‌లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని బాలానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని రంగారెడ్డి నగర్‌లో బికాస్ దాస్ (38) అనే వ్యక్తి ఓం సాయిరాం పేరుతో పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం ఆశపడి గంజాయి గంజాయి చాక్లెట్లను విక్రయించడం మొదలుపెట్టాడు. ఇతడి వ్యవహారంపై పోలీసులకు పక్కా సమాచారం అందడంతో పాన్‌షాప్‌పై మంగళవారం సాయంత్రం దాడి చేశారు. షాప్‌లో దొరికిన 59 (310గ్రాములు) గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. బికాస్ దాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.